

# వైరస్‌తో..జాగ్రత్త

- సీజనల్ వ్యాధులకు తోడైన కరోనా
- నగరవాసులకు చలికాలపు గుబులు
- మొదలైన న్యూఇయర్, క్రిస్టమస్,శుభకార్యాలు
- కరోనా వ్యాప్తిపై అధికారుల హెచ్చరికలు

**హైదరాబాద్, డిసెంబరు 23 ప్రభాతవార్త**

కరోనా మళ్లీ మృత్యువు గంట మోగిస్తుంది. రోజురోజుకు పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతూ వస్తుంది. ఒమెక్రాన్ కొత్త వేరియంట్ జేఎన్-1 కలకలం రేపుతోంది. చాపకింద నీరులా మెల్ల మెల్లగా విస్తరిస్తోంది.నిన్నటివరకు పాజిటివ్ కేసుల సంఖ్య 29 ఉండగా శనివారం మళ్లీ పెరిగింది. దీంతో యాక్టివ్ కేసుల సంఖ్య 35కి పైగా చేరింది. రంగారెడ్డిలో ఇద్దరికి కొవిడ్ సోకింది. నిలోఫర్ ఆస్పత్రిలో ఇద్దరు చిన్నారులకు కరోనా నిర్ధారణ కాగా,వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. కరోనా కేసులు అలజడి సృష్టిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పలు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఐదేళ్ల లోపు చిన్నారులకు, 60 ఏళ్లపైబడిన వారికి తగు జాగ్రత్తలు పాటించాలని నిపుణులు చెబుతున్నారు. ఇక ఇంటి నుంచి బయటకు వెళ్లే ప్రతి ఒక్కరూ మాస్క్ తప్పనిసరిగా ధరించాలని ఆదేశించారు. జ్వరం, దగ్గు, జలుబు, ఒళ్లునొప్పులు, శ్వాస తీసుకోవడంతో ఇబ్బందులు వస్తే తక్షణమే కోవిడ్ టెస్టులు చేయించుకోవాలని సూచించింది. అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచినట్లు ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రంలో రికవరీ రేటు 99.51 శాతంగా ఉందని అధికారికంగా తెలిపారు. ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటించాలను అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.


కరోనా వైరస్ వ్యాప్తి తగ్గినట్లే కనిపించి తిరిగి విస్తరిస్తుండడంతో..జాగ్రత్తగా ఉండక తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఆపదలను కొనితెచ్చుకున్నట్లేనని హెచ్చరిస్తున్నారు. కరోనా కేసుల సంఖ్య గణనీయంగా పెరుగుతుండడం..న్యూఇయర్, క్రిస్టమస్ పండుగ సీజన్‌తో పాటు చలికాలం అయినందున ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాల్సి న అవసరం ఉందంటున్నారు. వైరస్ విషయంలో అజాగ్రత్తగా ఉంటే ముప్పు తప్పదని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో పగటి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి.దీంతో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 14 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. ఇలాంటి వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధుల వ్యాప్తికి కరోనా వైరస్ తోడైతే మరింత ప్రమాదకరమేనని ఆందోళన వ్యక్తమవుతోంది. సాధారణంగానే చలి కాలంలో జ్వరం, జలుబు, దగ్గు లాంటి లక్షణాలు ఎక్కువగానే ఉంటాయి. దీంతో ఏది కరోనా, ఏది సాధారణ జలుబో తెలియని పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రధానంగా ఆస్తమా, బిపి, షుగర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారు కొంత అప్రమత్తంగా ఉండాల్సి ఉంటుంది. ఉష్ణోగ్రతలు పడిపోవడం, చలి క్రమంగా పెరుగుతుండడంతో తిరిగి కరోనా విజృంభించే ప్రమాదం లేకపోలేదు. న్యూ ఇయర్ వేడుకలు, క్రిస్టమస్ వేడుకలు, వివాహాది శుభకార్యాలయాల సమయంలో షాపింగ్‌లు చేయడం,అందరు ఒక చోటకు చేరి సంబరాలు జరుపుకోవడంతో ఏమాత్రం కొవిడ్ నిబంధనలు పట్టించుకోలేదు. ఇలాంటి సమయంలోనే వైరస్ వ్యాప్తికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి. చలి కాలానికి శుభకార్యాల హడావిడి తోడవడంతో వైరస్ వ్యాప్తి మరింత పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే డిసెంబరు, జనవరి నెలల్లో ఎక్కువ కేసులు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

కరోనా వైరస్ ప్రభావం తగ్గినా ఇంకొన్నాళ్ల పాటు అప్రమత్తంగా ఉండక తప్పదంటున్నారు. ఎందుకంటే ఎలాంటి లక్షణాలు లేకుండానే పాజిటివ్ కేసులు ఎక్కువగా బయట పడుతున్నాయి. ముందులాగా మాస్కులు ధరించడం, సామాజిక దూరం పాటించడం అంతగా కనిపించడం లేదు. ప్రజా రవాణా యథావిధిగా మారిపోయింది. మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణంతో ప్రజలు కిక్కిరిసి ప్రయాణం చేస్తున్నారు. శానిటైజర్ల వాడకం కూడా తగ్గిపోయింది. కనీస జాగ్రత్తలు పాటించకుండానే ప్రజలు బిజీ బిజీగా కనిపిస్తున్నారు. రానున్న మూడు నెలల పాటు ప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. డిసెంబరు, జనవరి నెలల్లో ప్రజలు కొవిడ్ నిబంధనలు పాటించకుంటే ప్రమాదకరమేనన్న వాదనలు వినిపిస్తున్నాయి.

**చలి కాలంతో ఇబ్బందే : డాక్టర్ శంకర్ ఫీవర్ ఆస్పత్రి సూపరింటెండెంట్**

ఇటీవల కరోనా వైరస్ ప్రభావం పెరుగుతోంది. పైగా చలి కాలంతో కొంత ఇబ్బందికరంగానే ఉంటుంది. మరికొన్నాళ్ల పాటు సామాజిక దూరం, మాస్కులు ఖచ్చితంగా ధరించాలి. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారైతే కొన్నాళ్లు బయటకు రాక పోవడమే మంచిది. కరోనా టెస్టులు నిరంతరంగా చేస్తున్నాం. గతంలో కన్నా ప్రస్తుతం కేసుల సంఖ్య తగ్గుతోంది. అయినా ప్రజలు అ ప్రమత్తంగా ఉండాలి. అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలి.

హైదరాబాద్ వార్త



# నగరంలో ముక్కోటి శోభ


**-కిటకిటలాడిన ఆలయాలు -గోవింద నామాలతో హోరెత్తిన శ్రీవారి సన్నిది**

**హైదరాబాద్ డిసెంబరు 23 ప్రభాతవార్త:**

ఎక్కడ చూసిన భక్త జనసందోహం..ఎటు చూసిన గోవిందభక్త జన సందోహంతో చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం కిటకిటలాడింది. సోమవారం వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను పురస్కంచుకుని వైకుంఠ ద్వారదర్శనంతో భక్తులు పులకించి పోయారు. తెల్లవారు జామునన మూడున్నర గంటల నుంచే హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో భక్తులతో హోరెత్తింది. ధనుర్మాసం శుక్లపక్షంలో వచ్చే ఈ ముక్కోటి ఏకాదశి రోజున మూడు కోట్ల మంది దేవతలు భూలోకానికి వచ్చి శ్రీ మహా విష్ణువు పూజిస్తారని భక్తుల విశ్వాసం. నాలుగు గంటల ప్రాంతంలో దేవాలయం ద్వారాలు తెరుచుకోవడంతో భక్తులు భక్తి పారవశ్యంతో ఊగిపోయారు. 'ఏడుకొండలవాడా వేంకటరమణ గోవిందా....గోవిందా','అపద మొకు ్కలవాడా అనాధరక్షక గోవిందా...గోవిందా అంటూ జయజయ ధ్వానాలు చేయడంతో ఆ ప్రాంతమంతా మారు మ్రోగింది. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరణలు చేశారు. దాదాపు శనివారం ఒక్క రోజే లక్షకుపైగా శ్రీవారిని దర్శించుకోవడం విశేషం. గజగజ వణికే చలిని సైతం లెక్క చేయకుండా తెల్లవారుజామున మూడు గంటలకే అలయం వద్ద భక్తులు బారులుతీరి ఉండడం కనిపించింది. అంతకుముందు వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయ వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య సుప్రభాత సేవతో స్వామివారికి కైంకర్యాలు నిత్యారాధనన, పాలాభిషేకం, బంగారు పుష్పార్చనన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాంఛరాత్రాగమ శాస్త్ర ప్రకారంగా వైకుంఠ ద్వార దర్శనం నిర్వహించారు. ఆలయం వ్యవస్థాపక వంశీయుడు జి.శ్రీనాథ్‌గౌడ్, సహాయ కమిషనర్ కె.రామాంజనేయులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వైకుంఠ ద్వారదర్శనం కోసం వచ్చే భక్తులకు మంచినీటి వసతి ఏర్పాట్లు చేశారు. కాగా చిక్కడపల్లి శ్రీవారి అల యం వద్ద ప్రారంభమైన క్యాలైన్ అర్టీసి క్రాస్‌రో డ్స్ వరకు బారులు తీ రి ఉండడం విశేషం.

**భాగ్యనగరంలోని పలు ఆలయాల్లో**

భాగ్యనగరంలో శనివారం ఆధ్యాత్మిక వా తావరణం వెల్లివిరిసింది. వైకుంఠ ఏకాదశి పర్వ దినోత్సవాన్ని పురస్కరించు కుని వైష్ణవ క్షేత్రాలన్నీ భక్తులతో భక్తులతో కిటకిటలాడాయి. ధను ర్మాసం శుక్లపక్షంలో వచ్చే ఈ ముక్కోటి ఏకాదశి రోజున మూడు కోట్ల మంది దేవతలు భూలోకానికి





ముఖద్వారం వద్ద భక్తులు

వచ్చి శ్రీ మహా విష్ణువు పూజిస్తారని భక్తులవిశ్వాసం. నగరంలోని వివిధ ప్రాంతాలల్లోని చారిత్రాత్మకమైన శ్రీ వేంకటేశ్వర స్వామి, రంగనా థస్వామి దేవాలయాల్లో భక్తులు లక్షల సంఖ్యలో వచ్చి భక్తిశ్రద్ధలతో పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా జియా గూడలోని శ్రీ రంగనాథస్వామి దేవాలయంలలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సారి కూడా ఏకాదశి పర్వ దినోత్సవం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. వీటితో పాటు బిర్లా మందిర్, చిలుకూరి బాలాజీ, చిక్కడపల్లి శ్రీ వేంక టేశ్వర స్వామి దేవాలయం, విజయనగర్ కాలనీ లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, స్కంద్‌గిరి దేవాలయంతో పాటు రామ్‌నగర్ రామాల యం, నామా లగుండులోని వెంకటేశ్వరస్వామి, రంగనాథ స్వామి దేవాలయం, వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి దేవాలయం, శ్రీనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, తిరుమల హిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, జూబ్లీహిల్స్ వేంకటేశ్వరస్వామి దేవాలయం, వనస్థలిపురం లోని శ్రీపద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయం, కూకట్‌పల్లి వివేకానందనగర్ శ్రీ వేం కటేశ్వరస్వామి దేవాలయం, పలు వైష్ణవాలయా ల, వివిధ ప్రాంతాల్లోని అమ్మవారి దేవాలయా లు, శ్రీ షిరడి సాయిబాబా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. రంగారెడ్డి జిల్లా చేవేళ్ళ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, ఆర్టీసిక్రాస్ రోడ్స్ శృంగేరి జగద్గురు మహాసంస్థానం ఆధీనంలో ఉన్న లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, లిబర్టీలోని టిటిడి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, సంతోష్ నగర్ లో వేంకటేశ్వర స్వామి దేవాలయం వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు వైభవో పేతంగాని ర్వహించారు. స్వామివారిని ఉత్తర ద్వారం గుండా భక్తులు దర్శనం చేసుకున్నారు. ముక్కోటి ఏకాదశి రోజున ఆలయాల్లో ఉత్తరద్వారం గుండా విష్ణు మూర్తిని దర్శిస్తే సమస్త పుణ్యపరంపరలు చేకూ రుతాయని భక్తుల నమ్మకం.



భక్తులతో ఉన్న శ్రీవారి ఆలయం



స్వామివారిని దర్శించుకున్న అనంతరం మాట్లాడుతున్న తలసాని శ్రీనివాస్ యాదవ్

# ట్రాఫిక్ మళ్లింపు



**హైదరాబాద్, డిసెంబరు 23 ప్రభాతవార్త**

మూసీ నదిపై ముసారాంబాగ్ ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతున్నందున ఈ మార్గాన్ని తాత్కాలికంగా మూసివేశారు. ఈ క్రమంలో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి వస్తాయని ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. అంబర్‌పేట నుండి మూసారాంబాగ్ ఫ్లైఓవర్ మీదుగా మలక్‌పేట టీవీ టవర్ వైపు వెళ్లే అన్ని సాధారణ వాహనాలు, భారీ వాహనాలు, ఆర్టీసి బస్సులను ఆలీకేఫ్ ఎక్స్‌రోడ్ వద్ద జిందాతిలిస్మత్, గోల్నాక న్యూ బ్రిడ్జి హైటెక్ ఫంక్షన్ హాల్, అఫ్జల్ గంజ్ వైపు మళ్లించబడతాయి.

అక్కడి నుంచి ఇండియన్ అయిల్ పెట్రోల్ బంక్ వద్ద కుడి మలుపు తిరిగి పిస్తాహౌస్, మూసారాంబాగ్ జంక్షన్ వైపు వెళ్లాలని పోలీసులు వెల్లడించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కల్గకుండా వాహనదారులు ఇతర మార్గాల ద్వారా వెళ్లి సహకరించాలని పోలీసులు కోరారు.

# పివికి ఘన నివాళి



పీవీ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి కెటిఆర్


**బేగంపేట డిశంబరు 23,ప్రభాతవార్త :** మాజీ ప్రధాని దివంగత పీ.వీ.నర్సింహారావు వర్థంతి సందర్భంగా పలువురు ప్రముఖులు శనివారం నెక్లెస్ రోడ్ రోడ్‌లోని పీ.వీ.ఘాట్ వద్ద నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పీ.వీ. భారత దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మేధావి అని కొనియాడారు.ఆయన ఎన్నో సంస్కరణలు తెచ్చి ఎంతో మందికి ఆదర్శ ప్రాయంగా నిలిచారని అన్నారు. దేశాన్ని ఆర్థికంగా బలంగా తీర్చిదిద్దారని చెప్పారు.జాతి గర్వించదగ్గ మహానీయుడు పీ.వీ.అని కొనియాడారు.ఈ సందర్భంగా గవర్నర్ తమిళసై సౌందర్ రాజన్ తో పాటు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ,ఆయన కుమార్తె బండారు విజయలక్ష్మి,మంత్రులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి.దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ధనసరి అనసూయ సీతక్క,మాజీ మంత్రి కేటీఆర్,ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కే.ఏ పాల్,పీ.వీ.తనయ ఎమ్మెల్సీ సురభి వాణీదేవి,పీ.వీ.ప్రభాకర్ రావు,పీ.వీ.నర్సింహారావు కుటుంబసభ్యులు పీ.వీ.ఘాట్ పీ.వీకి నివాళులు అర్పించారు.

# అంకుర ఆసుపత్రిలో భారీ అగ్ని ప్రమాదం

- ప్రాణాలు అరచేతిలో పట్టుకొని పరుగులు తీసిన రోగులు, సిబ్బంది
- వేగంగా స్పందించిన ఫైర్‌సిబ్బంది
- ఆసుపత్రిని సందర్శించిన స్థానిక ఎమ్మెల్యేలు
- ప్రాణహాని జరుగలేదన్న ఆసుపత్రి వర్గాలు
- పై అంతస్థులో హోర్డింగ్‌ల షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు



గుడిమల్కాపూర్‌లోని అంకుర ఆసుపత్రి భవనంలో భారీ ఎత్తున మంటలు ఎగిసి పడుతున్న దృశ్యం



ఆసుపత్రి నుంచి తన బిడ్డను అరచేతిలోకి తీసుకొని అంబులెన్స్ వైపుకు పరుగులు పెడుతున్న తల్లి దృశ్యం

**హైదరాబాద్, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలోని గుడిమల్కాపూర్‌లో ఉన్న అంకుర ఆసుపత్రిలో శనివారం సాయంత్రం ఒక్కసారిగా భారీ ఎత్తున మంటలు ఎగిసి పడ్డాయి. ఆసుపత్రి పై అంతస్థులో ఉన్న హోర్డింగ్‌లకు షార్ట్ సర్క్యూట్ రావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఆసుపత్రిలోని ఇతర అంతస్థులకు వ్యాపించాయి. సుమారు రెండు గంటల పాటు ఆసుపత్రిలో పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడ్డాయి. ఊహించని ఈ అగ్ని ప్రమాదంతో ఆసుపత్రిలోని రోగులంతా ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని, ఆహాకారాలు చేస్తూ బయటకు పరుగులు తీశారు. చాలా వరకు బాలింతలు, గర్భిణీలు, చిన్నారులే అధికంగా ఈ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తల్లులు తమ బిడ్డలను చేతుల్లోకి తీసుకొని ఆసుపత్రి బయటకు పరుగులు తీశారు. ఆసుపత్రి యాజమాన్యం, సిబ్బంది కూడా వెంటనే స్పందించి అంబులెన్స్‌లలో రోగులను ఇతర ఆసుపత్రులకు తరలించారు.

**వెంటనే స్పందించిన ఫైర్ సిబ్బంది :**

అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది వేగంగా అక్కడికి వచ్చి రెండు గంటల పాటు కష్టపడి మంటలను ఆర్పివేశారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది పనితీరు పట్ల రోగులు, ఆసుపత్రి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. చాలా వేగంగా స్పందించి మంటలను అదుపు చేశారని, లేదంటే పెద్ద ఎత్తున ఆస్థి, ప్రాణ నష్టాలు జరిగేవని వారు పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న యువత కూడా ఫైర్ సిబ్బందికి సహకరించారు. సాయంత్రం ఏడున్నర గంటల వరకు మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

**పరుగులు తీసిన రోగులు :**

అంకుర ఆసుత్రిలో శనివారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఒక్కసారిగా దట్టమైన పొగలు, మంటలు ఎగిసి పడ్డాయి. దీంతో అందులో చికిత్స పొందుతున్న రోగులంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. పొగ కారణంగా ఊపిరి పీల్చుకునేందుకు సైతం ఇబ్బందిగా మారి, ఎక్కడకు వెళ్తున్నాయో తెలియకుండా పరుగులు తీశామని రోగులు తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది రోగులను అంబులెన్స్‌లలో ఇతర ప్రాంతాలకు తరలించే ప్రయత్నం చేస్తున్నా, రోగులు మాత్రం తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని హాహాకారాలు చేస్తూ బయటకు పరుగులు తీశారు. మహిళలు తమ బిడ్డలను చేతుల్లో ఎత్తుకొని బయటకు వచ్చారు. మంటలు కిందికి వచ్చి మరింత ఇబ్బందికి గురి చేయక ముందే రోగులు, వారి బంధుగణం బయటకు రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఒక్క రోగికి కూడా ఇబ్బంది కాకుండా చూసే బాధ్యత మాదని, ఆసుపత్రి వర్గాలు రోగులలో ధైర్యంను నింపే ప్రయత్నం చేశారు. ప్రస్తుతానికి ఎవరికి ఎలాంటి అపాయం జరుగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యేలు :**

అగ్ని ప్రమాదం విషయంను తెలుసుకున్న స్థానిక కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కౌసర్ మోహియుద్దీన్, మాజిద్ హుస్సేన్‌లు అంకుర ఆసుపత్రికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీశారు. కొనసాగుతున్న సహాయక చర్యలను సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఆసుపత్రి యాజమాన్యంతో సైతం ప్రమాదం విషయంపై మాట్లాడారు. ఒక్క రోగికి కూడా ప్రాణాపాయం జరుగకుండా జాగ్రత్త వహించాలని ఎమ్మెల్యేలు అధికారును ఆదేశించారు. వేగంగా మంటలను అదుపులోకి తీసుకు వచ్చిన అగ్నిమాపక సిబ్బంది పనితీరు పట్ల ఎమ్మెల్యేలు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆసుపత్రిలోని ఇతర అంతస్థులకు వ్యాపించకుండా, పక్క భవనాలకు వ్యాపించకుండా చాలా చాకచక్యంగా ఫైర్‌సిబ్బంది పని చేశారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు కో ఆర్డినేషన్ చేసుకొని ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, ఏ అవసరమున్నా మావంతు పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యేలు ఇద్దరూ అధికారులకు, రోగులకు భరోసానిచ్చారు. ఎమ్మెల్యేల స్పందన పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పై అంతస్థులోని హోర్డింగ్‌ల కారణంగానే షార్ట్ సర్క్యూట్ జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా తెలిపారు. పూర్తి విచారణ జరిపిన తరువాత అసలు విషయంను తెలుపుతామన్నారు.

**భారీగా ట్రాఫిక్ జాం :**

గుడిమల్కాపూర్ పూలు, కూరగాయల మార్కెట్లకు వెళ్లే రోడ్డులో ఉన్న అంకుర ఆసుపత్రిలో భారీ ఎత్తున మంటలు ఎగిసి పడడంతో మూడు గంటల పాటు ఆ దారిలో ట్రాఫిక్‌జాం అయ్యింది. అటుగా వెళ్తున్న ప్రతీ వాహనదారుడు తమ సెల్‌ఫోన్‌లలో ఆసుపత్రి భవనంలో ఎగిసి పడుతున్న మంటలను వీడియోలు తీస్తుండడంతో ట్రాఫిక్ జాం మరింత పెరిగింది. మూడు గంటల పాటు ట్రాఫిక్ పోలీసులు శ్రమించి పరిస్థితిని సాధారణ స్థితిలోకి తీసుకువచ్చారు.

**ఆసుపత్రిలోని వారంతా సురక్షితం :**

అంకుర ఆసుపత్రిలో శనివారం చికిత్స పొందుతున్న వారందరిని సురక్షితంగా ఇతర ఆసుపత్రులకు తరలించామని యాజమాన్యం పేర్కొంది. ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కావడం వలన శనివారం సాయంత్రం కొంత ఇబ్బందులు తలెత్తాయని, వెంటనే మా ఆసుపత్రి సిబ్బంది అప్రమత్తమయ్యి పరుగులు తీస్తున్న రోగులందరిలో ధైర్యం నింపారన్నారు. హడావుడీగా వెళ్తున్న రోగులు, వారి బంధువులను ఆసుపత్రి సిబ్బంది దగ్గరుండి బయటకు తీసుకు వచ్చారని వివరించారు. దేవుడి దయ వలన ఏ ఒక్కరు కూడా ప్రమాదం బారిన పడలేదని, అందరిని సురక్షితంగా ఇతర ఆసుపత్రులకు తరలించామని తెలిపారు. మంటలు ఎగిసి పడ్డ తీరు చూస్తుంటే చాలా ఆందోళన చెందామని, ఫైర్ సిబ్బంది పని తీరు చాలా బాగుందన్నారు.




## కృత్రిమ మేథస్సు ఇతివృత్తంతో దేవుడు చేసిన బొమ్మ నాటక ప్రదర్శన

**రవీంద్రభారతి, డిసెంబరు 23 ప్రభాతవార్త :** ఆధునిక సాంకేతిక రంగంలో సృష్టికి ప్రతిసృష్టి చేసేస్థాయికి చేరుకున్న మానవుడు మనిషి గొంతుని, ముఖాన్ని, ఆకారాన్ని కృత్రిమ మేథస్సు ద్వారా సృష్టిస్తున్న తరుణంలో ప్రఖ్యాత సాంస్కృతిక సంస్థ రసరంజని, హైదరాబాద్ రిపర్టరీ ప్రొడక్షన్స్ తెలుగు మొట్టమొదటిసారిగా ఈ ఇతివృత్తంతో దేవుడు చేసిన బొమ్మ నాటకాన్ని తెలుగులో 2002వ సంవత్సరంలోనే ప్రదర్శించి ఎన్నో అవార్డులు, రివార్డులు, విశేష ప్రశంసలు అందుకోవడంతోపాటు ఉత్తమ రచన, దర్శకత్వం, నటుడు, రంగాలంకరణ ...లలో నాలుగు నంది అవార్డులూ కైవసం చేసుకొని 2004లో జాతీయ నాటకోత్సవాల్లో సైతం ప్రదర్శించి బహుళాదరణ పొందింది. రసజ్ఞులైన రంగస్థల నాటక ప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకుల కోరికమేరకు రసరంజని రిపర్టరీ మనుసును కదిలించే ఒక ప్రేమ కథ, మనసున్న ఒక రోబో కథ శ్రీశైలమూర్తి రచన, మోహన సేనాపతి దర్శకత్వంలో రూపొందిన దేవుడు చేసిన బొమ్మ నాటకాన్ని ఈ నెల 27 రాత్రి 6.30 గంటల నుండి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రదర్శించనున్నట్లు, అధికసంఖ్యలో రంగస్థల నాటకప్రియులు, ఔత్సాహికులు విచ్చేసి నాటకాన్ని ఆసాంతం తిలకించి విజయవంతంచేసి కళాకారులను ప్రోత్సహించాలని రసరంజని కార్యవర్గం కోరింది.

### టివిఆర్ మోడల్ హైస్కూల్‌లో జాతీయ రైతు దినోత్సవం

**జీడిమెట్ల, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

టివిఆర్ మోడల్ హై స్కూల్ అపురూపకాలనీ నందు మేనేజింగ్ డైరెక్టర్ టి. వంశీకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో శనివారం జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భారతదేశపు 5వ ప్రధాన మంత్రి భారతదేశపు రైతు విజేత గుర్తింపు పొందిన చౌదరి చరణ్ సింగ్ జన్మదినం సందర్భంగా కిసాన్ దివాస్ జరుపుకుంటారు. చౌదరి చరన్ సింగ్ నేతృత్వంలో అనేక ఉద్యమాల ద్వారా జమీందారీ చట్టం రద్దయి కౌలుదారి చట్టం ప్రవేశపెట్టబడింది. నాటి నుండి జాతీయ రైతు దినోత్సవంగా జరుపుకుంటారు. టివిఆర్ విద్యార్థులు రైతు కష్టాన్ని శ్రమను పడించే విధానాన్ని నృత్య రూపకం ద్వారా చక్కగా వివరించారు. రైతు ఎప్పటికైనా రారాజు అని రైతు గౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రదర్శనలు జరిగాయి. ఒక రైతుకు సామాన్యుడు అందించే ప్రోత్సాహం, ధైర్యం, రైతుకు మనోనిబ్బరం చేకూరుతుంది. కనుమరుగవుతున్న కాలగమనాన్ని మననం చేసుకున్నట్లు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అద్యాపక బృందం పాల్గొన్నారు.

### డివిజన్‌లో పర్యటించిన కొలను శ్రీనివాస్‌రెడ్డి

**నిజాంపేట్, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

14వ డివిజన్ కాం గ్రెస్ పార్టీ కార్యకర్తల పిలుపుమేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి కాలనీలో పర్యటించారు. పలు కాలనీల నుంచి వచ్చిన ప్రజలు వారి వారి కాలనీలలో ఉన్న సమస్యలు, పలు డివిజన్‌ల కార్పోరేటర్ల నుంచి వారికి ఎదురైన సమస్యను పూర్తిగా వివరించారు. దీనిపై స్పందించిన ఆయన మాట్లాడుతూ ప్రతి కాలనీకి ప్రత్యక్షంగా వచ్చి సమస్యలపై మున్సిపల్ అధికారులతో మాట్లాడి పనులు చేయిస్తానని మాట ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నది మరికొన్న రోజుల్లో రానున్న రోజుల్లో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కూడా కాంగ్రెస్ పార్టీ గెలుచుకుని మీ అందరి అభిమానంతో ముందుకు వెళతామని కాలనీవాసులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అభిమానులకు తెలియజేశారు. దీనికి ప్రతీ కాలనీవాసులు అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సహకరించాలని కోరారు.

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసిన కె.ఎం ప్రతాప్



**పేట్ బషీరాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

నూతనంగా నియమితులైన రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.ఎం ప్రతాప్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి విశాల్‌గౌడ్, మేడ్చల్ మల్కాజగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రాచనోల లక్ష్మీ, బిజిలి కృష్ణ, మహమ్మద్ పాషా, మహమ్మద్ రసీద్, నక్క ప్రకాష్, మాద రమేష్, ఓం ప్రకాష్, ఉల్పి వెంకటేష్, జిట్టా రామేశ్వర్‌రెడ్డి, ఊరడి మల్లికార్జున్, జిట్టా బలవంతరెడ్డి, కన్నా,రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.

### అక్బరుద్దీన్ దళితులు,బిసిలను అవమానిస్తే ఊరుకోం

**-ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం**


**హైదరాబాద్, డిసెంబరు 23,ప్రభాతవార్త:**

ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ దళితులు,బిసిలను అవమానించే విధంగా మాట్లాడున్నారని ఆయన వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒవైసి సోదరులు తెలంగాణ ఉద్యమంలో ఎక్కడా లేరని వారు తెలంగాణలో ఉండికూడా తెలంగాణ గురించి ఎప్పుడూ మాట్లాడలేదన్నారు. వీరు పాతబస్తీ ముస్లింలను బెదిరించి ఓట్లు వేయించుకుని వారిని వాడుకోవడం తప్పిస్తే వారికి చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్,బిజెపి,ఎంఐఎంలు ఒక్కటేనని అందుకే ఎంఐఎం అరాచకాలపై గత ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇలాంటి నేతలను ముస్లిం మతపెద్దలు కూడా నమ్మరన్నారు. అసెంబ్లీలో దళిత ఎమ్మెల్యేలను అవమానించిన అక్బరుద్దీన్ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలాంటి చర్యలు మళ్ళీ జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే దళితులు, బిసిలు, ముస్లింలకు అన్యాయం జరుగుతుందని కాంతం పేర్కొన్నారు.

### తెలంగాణ హాకీ అధ్యక్షుడికి అభినందనలు..

**కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

తెలంగాణ హాకీ అధ్యక్షునిగా ఎన్నికైన కొండ విజయ్ కుమార్‌ని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ క్రీడ అయిన హాకీ శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన వ్యక్తి కొండ విజయ్ కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని, మన ప్రాంతంలో హాకీ క్రీడాకారులకు గుర్తింపు వచ్చేలా కృషి చేయాలన్నారు. తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. గచ్చిబౌలి బాలయోగి స్టేడియం, చందానగర్ పిజెఆర్ స్టేడియంలో హాకీ క్రీడకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని కొండ విజయ్ ఎమ్మెల్యే గాంధీని కోరారు.



లేక్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో దొంగతనం కేసు వివరాలను వెల్లడిస్తున్న డిసిపి శరత్‌చంద్ర పవర్,ఏసీపి రవికుమార్, ఎస్‌హెచ్‌ఓ డెబోరా

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా కిటకిటాలాడిన దేవాలయాలు



భక్తులతో కిటకిటలాడిన టిటిడి శ్రీవారి దేవాలయం

**సైఫాబాద్, డిసెంబరు 23 ప్రభాతవార్త:**

లిబర్టి వద్దగల టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం శనివారం తెల్లవారు ఝాము నుంచి రాత్రి వేలాది మంది భక్తులతో కిటకిటలాడింది. వైకుంఠ ఏకాదశిమిని పురస్కరించుకుని శుక్రవారం అర్ధరాత్రి నుంచే భక్తులు క్యూలైన్‌లో నిలబడ్డారు. తెల్లవారు ఝామున 1 గంట నుంచి 3 గంటల వరకు శ్రీవారికి ధనుర్మాస కైంకర్యాలు , తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం ఏకాంత సేవలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు 3.30 గంటల నుంచి సర్వదర్శనం ప్రారంభమైంది. చలిని సైతం లెక్కచేయకుండా భక్తులు క్యూలైన్‌లో నిలబడి వైకుంఠ ద్వారా దర్శనం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారిని దర్శించుకుని మహా ఆనందం పొందారు. దేవాలయం సిబ్బంది, పోలీసులు, వాలంటీర్లు భక్తులను కంట్రోల్ చేయడం కష్టమైంది. తెల్లారే సరికల్లా భక్తులు తండోప, తండోలుగా తరలి వచ్చారు. వృద్దులు, మహిళలు, పిల్లలు, యువతీ, యువకులు వచ్చేశారు. వైకుంఠ ఏకాదశిమిని పురస్కరించుకుని దేవాలయం సిబ్బంది భక్తులకు అన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా క్యూలైన్స్ ఏర్పాట్లు చేశారు. దేవాలయాన్ని పూల మాలలతో అందంగా అలంకరించారు. పచ్చని తోరణాలు కట్టారు. ద్వారానికి ముందు భాగంలో మండపాలను ఏర్పాటు చేశారు. దర్శనం అనంతరం భక్తులకు పూజారులు తీర్థ ప్రసాదాల వితరణ గావించారు. క్యూలైన్‌లో ఉన్న భక్తులు 'గోవింద, గోవింద' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దేవాలయం ప్రాంగణమంతా గోవింద నామాలతో మారుమ్రోగింది. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని టిటిడి నూతన సంవత్సరం క్యాలెండర్లు, డైరీలు, శ్రీవారి లడ్డు ప్రసాదాల విక్రయిం జరిగింది. దేవాలయంలో శ్రీవారిని హార్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, కుటుంబ సభ్యులు, పలువురు బిజెపి, కాంగ్రెస్ నాయకులు దర్శించుకున్నారు. ఇదిలా ఉండగా ఒక దశలో భక్తులు క్యూలైన్‌ను వదిలివేసి గుడి ముంగిటకు వచ్చారు. దీంతో క్యూలైన్ కాస్తా ద్వీచక్రవాహనాలకు పార్కింగ్‌గా మారింది.

**కూకట్‌పల్లిలో..**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కూటక్‌పల్లిలోని పలు దేవాలయాల్లో శనివారం ప్రతే ్యక పూజా కార ్యక్రమాలు జరిగాయి. వివేకానందనగర్‌లోని వేంక టేశ్వరస్వామి దేవాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు కూకట్‌పల్లి నాయకులు, కార్యకర్తలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. వేంకటేశ్వరుని ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. అనంతరం ఆలయ పూజారులు శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందించారు.

**చార్మినార్‌లో..**

పాతనగరంలోని పలు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాల్లో శనివారం శ్రీ వైకుంఠ ఏకాదశి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. చార్మినార్ సమీపంలోని శ్రీ బాలాజీ మందిరం, చార్‌కమాన్ శ్రీ బాలాజీ మందిరం, లాల్‌దర్వాజ సమీపంలోని శ్రీ వెంకటేశ్వర మందిరం, చేలాపుర, ఫత్తెదర్వాజలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలను నిర్వాహకులు ఎంతో సుందరంగా తీర్దిదిద్దారు. కాగా చార్మినార్ సమీపంలోని చౌక్ మైదాన్ ఖాన్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే రాజాసింగ్, దక్షిణ మండలం డిసిపి పి.సాయి చైతన్య, చార్మినార్ ఏసిపి రుద్ర భాస్కర్, చార్మినార్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌తో పాటు పలు పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేశామని బాలాజీ మందిరం ప్రధాన పూజారి శృంగారం రమణా చార్యులు, అర్చకులు శృంగారం ఆత్రేయ చార్యులు తెలిపారు. పాతబస్తీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలు భక్తుల రద్దీతో కిక్కిరిసి పోయాయి.

**సికింద్రాబాద్‌లో...** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని సీతాఫల్‌మండి నామాలగండులోని శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల కోసం స్వామివారి ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ప్రతియేడులాగే ఈయేడు కూడా ఆలయ సింటిల్ ట్రస్టీ నోముల ప్రకాశరావు ఆలయాన్ని, పరిసర ప్రాంతాలను సర్వాంగ సుందరంగా తయారు చేశారు. తిరుమల తిరుపతిని పోలిన సెట్టింగ్‌లను ఏర్పాటు చేశారు. వేలాధిగా వచ్చే భక్తుల సౌకర్యార్థం నామాగుండు నుంచి సురేష్ థియేటర్ వరకు క్యూ విధానాన్ని ఏర్పాటు చేశారు. శనివారం తెల్లవారుజాము నుండే భక్తులు వేలాధిగా తరలి వచ్చారు. ఉత్తర ద్వారం స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కేవలం సికింద్రాబాద్ నియోజకవర్గం భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుండి భక్తులు వచ్చి దర్శనం చేసుకున్నారు.

**ప్రత్యేక పూజలు...**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారిని పరిసర ప్రాంతాలలో పల్లకీలో ఊరేగించారు. పలు సాంస్కృతిక కార్యాక్రమాలను ఏర్పాటు చేశారు. పలు వేశధారణలో కోలాటం లాంటి కార్యాక్రమాన్ని నిర్వహించారు. మాజిమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, రామేశ్వర్‌గౌడ్, గుర్రం పవన్‌కుమార్ గౌడ్, సాదం బాల్‌రాజు యాదవ్, సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామలహేమ, నేతలు గరికపాటి చంద్రశేఖర్, నవీన్ ఇతర ప్రముఖులు స్వామివారి దర్శనం చేసుకున్నారు.

## ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలి

**- బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర**



శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా పరిశుభ్రతపై కూరగాయల వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్న కమీషనర్ శరత్‌చంద్ర.

**నార్సింగి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** ప్రజలందరూ స్వచ్ఛందంగా పరిశుభ్రతను పాటించాలని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని 19,20.వార్డులలో శానిటేషన్ సిబ్బందితో కలిసి కమీషనర్ పర్యటించారు. శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా కాళీమందిర్ వద్ద ఉన్న కూరగాయల మార్కెట్ యార్డును సందర్శించి, అక్కడున్న వ్యాపారులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. చెత్త నిలువ ఉంటే అది మురిగి దోమలు, ఈగలు, ఆరోగ్యానికి హాని చేసే బ్యాక్టీరియాలు, వైరస్‌లను ఉత్పత్తి చేస్తుందని, ఎప్పటి చెత్తను అప్పుడే ఓ బుట్టలో వేసుకొని రిక్షాలలో వేయాలని సూచించారు. 20.వ,వార్డు కార్పోరేటర్ సాగర్‌గౌడ్ మాట్లాడుతూ వీధి విక్రయదారుల మార్కెట్ సమస్య, ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలు, సిసి రోడ్డు సమస్యలు పరిష్కరించాలని కమీషనర్‌ను కోరారు. వీలైనంత త్వరగా మీ ఇబ్బందులు దూరం చేయిస్తామని కమీషనర్ కార్పోరేటర్ సాగర్‌గౌడ్‌కు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్ జవాన్లు, ఆటోల డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల స్కూల్ ఫెయిర్

**హైదరాబాద్, డిసెంబరు 23 ప్రభాతవార్త**

విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో ముందుండాలని భాష్యం లిటిల్ ఛాంప్స్ ప్రిన్సిపల్ స్వాతి అన్నారు. శ్రీనివాస రామనుజన్ జన్మదినం సందర్భంగా విద్యార్థుల ఏర్పాటు చేసిన మ్యాథ్స్ ఎడుకేషన్ ఎక్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటికీ నుంచే విద్యతో పాటు ఇతర వైజ్ఞానిక అంశాలపై దృష్టిసారించాలన్నారు. అంతేకాకుండా వారికి ఆసక్తి ఉన్న విషయాలపై దృష్టిసారించడం ద్వారా వారు భవిష్యత్తులో అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారన్నారు. చిన్నారుల ఎక్స్‌పో అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపల్ దుర్గాదేవి పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు..

**పేట్ బషీరాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి విశాల్‌గౌడ్ ఆధ్వర ్యంలో నిర్వహించిన వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.ఎం ప్రతాప్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ శ్రీ మహావిష్ణు ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోసాలతో, రాష్ట్రం సుభిక్షం గా ఉండాలని వేడుకున్నానని అన్నారు ప్రతీ ఏటా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు నిరాట కంగా నిర్వహిస్తున్నందుకు అందులో గ్రామ ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ, యు వతకు భక్తి మార్గంలో నడిపిస్తున్నందుకు, భావితరాలకు మన సంస్కృతి, సాంప్రదా యాలను అందిస్తున్నందుకు యువనేస్తం పౌండేషన్ సభ్యులను ప్రతాప్ అభినందించారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం పౌండేషన్ సభ్యులు జిట్టా రామేశ్వర్‌రెడ్డి, కన్నా, ఉల్సీ వెంకటేష్, ఊరడి మల్లికార్జున్, రాజ్ ఠాకూర్, సునీల్, ఫణి, గౌరీష్, వినోద్, సూరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య సమస్యలపై "ప్రాశో"దృష్టి

**-ఫౌండేషన్ చైర్మన్ గోవింద్ హరి**



ఫౌండేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రతినిధులు

**హైదరాబాద్, డిసెంబరు 23,ప్రభాతవార్త:**

ప్రజల ఆరోగ్య సమస్యలపై అధ్యయనం చేసి సానుకూలమైన ఆరోగ్యం, సామాజిక అభివృద్ధి ఫలితాలు సాధించడానికి ప్రజ్ఞాన్ సస్టైనబుల్ హెల్త్ అవుట్‌కమ్స్ ఫౌండేషన్ (ప్రశో)ని ఫౌండేషన్ ప్రారంభించినట్లు ఫౌండేషన్ చైర్మన్, ఏపీ ప్రభుత్వానికి ఆరోగ్య సలహాదారుగా ఉన్న ఆర్.గోవింద్ హరి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను తప్పుదారి పట్టించే సమాచారం, సోషల్ మీడియా ఫ్లాట్‌ఫాంలలో ఆరోగ్యానికి సంబంధించిన నకిలీ వార్తలు పెద్దసమస్యగా మారాయన్నారు. ఈనేపథ్యంలో ఆరోగ్య మీడియా సహకార కేంద్రాన్ని ఏర్పాటు చేయూల్సిన అవసరం ఉందని ప్రశో భావించిందన్నారు. వ్యాధిని నివారించడానికి , ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి వ్యక్తిగత ,సమాజ చర్య కోసం వాస్తవ సమాచారం రోగికి అందించడం లక్ష్యంగా ఇది ఏర్పడిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన జెలాలెం టఫెస్సే, డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ జగన్నాథం, డాక్టర్ రఘునాథ్, డాక్టర్ గోపీచంద్, భాస్కర్‌రావు, డాక్టర్ రామ్‌జీ సింగ్, రఘునాథ్, శివరంజని తదితరులు పాల్గొన్నారు.

## భర్తకు సేవలు చేయలేక గృహిణి అదృశ్యం

**తార్నాక, డిసెంబర్ 23 ప్రభాతవార్త:**

అనారోగ్యంతో ఉన్న భర్తకు సేవలు చేయలేక ఓ గృహిణి అదృశ్యమైన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.ఎస్సై నరేష్ కథనం ప్రకారం. నాచారం సింగం చెరువు ప్రాంతానికి చెందిన శంకర్ భార్య ఆర్.లావణ్య అలియాస్ వరమ్మ(30)కు గత ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఇదిలా ఉండగా ఆమె భర్త శంకర్ దీర్ఘకాలిక వ్యాదితో బాదపడుతుండటంతో ఆమెనే సేవలందిస్తోంది. సంవత్సరాలు గడుస్తున్నా ఆమె భర్తకు వ్యాది నయం కావడంలేదు. మరో వైపు లావణ్య తార్నాక ప్రాంతంలో ఇండ్లల్లో పాచిపని చేస్తూ జీవనం సాగిస్తుంది. దీంతో ఆమె సేవలు చేయలేక ఇబ్బందులు పడుతుంది. ఆమెను పనికోసం తార్నాకలో ఆమె భర్త వదిలిపెట్టి వెళ్లాడు. కాని బయటకు వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాలేదు. దీంతో శంకర్ ఆమె ఆచూకి కోసం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

## అదృశ్యమైన ఇద్దరు బాలికల కేసు సుఖాంతం

**-క్షేమంగా ఇళ్ళకు తిరిగి వచ్చిన బాలికలు**

**సరూర్‌నగర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం నుండి దాదాపు అర్ధరాత్రి వరకు తీవ్ర కలకలం రేకెత్తించిన ఇద్దరు బాలికల అదృశ్యం కేసు సుఖాంతం అయ్యింది. ఏడవ తరగతి చదువుతున్న వారికి పరీక్షల్లో మార్కులు తక్కువ రావడంతో భయాందోళనకు గురై పరస్పరం చర్చించుకొని ఎక్కడికైనా వెళ్లిపోవాలని నిర్ణయించుకొని కొన్ని గంటల పాటు బయట తిరిగి చివరకు ధైర్యం చాలక అర్ధరాత్రికి ముందు ఇళ్ళకు చేరుకున్నారు. అయితే అప్పటి వరకు వారి ఆచూకీ కోసం పోలీసులు, కుటుంబ సభ్యులు, వారి బంధుమిత్రులు నానా హైరానా పడుతూ పలు ప్రాంతాల్లో వెదికి వేసారి చివరకు బాలికలు క్షేమంగా రావడంతో ఊపిరి పీల్చుకున్నారు. రాచకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో సంచలనంగా మారి పోలీసులను, సదరు బాలికల కుటుంబ సభ్యులను ఉరుకులు పరుగులు పెట్టించిన ఈ ఉదంతానికి సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. బాలాపూర్ చౌరస్తా సమీపంలోని ఎస్వి ఆసుపత్రికి చెందిన డాక్టర్ జ్యోతి, వెంకటేశ్‌ల కుమార్తె లక్ష్మీ ప్రణతి (11), బడంగ్‌పేట్ శ్రీ లక్ష్మీహిల్స్ కాలనీకి చెందిన మహదేవ్ ప్రసాద్ కూతరు సాన్వి దుర్గ (11)లు కంచన్‌బాగ్‌లోని బిపిడిఎవి పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నారు. అయితే వీరికి కొన్ని సబ్జెక్టులలో మార్కులు తకు ్కవ రావడంతో ఇంట్లో ఏమైనా అంటారనే భయంతో ఇద్దరూ చర్చించుకొని వెళ్ళిపోవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ట్యూషన్‌కని బయలు దేరిన సాన్వి దుర్గ బాలాపూర్ చౌరస్తా సమీపంలోని రాధిక ఆసుపత్రి వద్దకు వచ్చి స్కూటీపై అక్కడ ఉన్న ఓ వ్యక్తి ఫోన్ తీసుకొని లక్ష్మీ ప్రణతితో మాట్లాడింది. ఆ తర్వాత లక్ష్మి ప్రణతి కనిపించకపోవడంతో ఆందోళన చెందిన డాక్టర్ జ్యోతి బాలిక కోసం వెదికింది. ఫలితం లేకపోవడంతో ఫోన్‌ను పరిశీలించి ఆ తర్వాత మీర్‌పేట్ పిఎస్‌లో ఫిర్యాదు చేసింది. అదే సమయంలో సాన్వి దుర్గ ట్యూషన్‌కు వెళ్ళలేదనే సమాచారం రావడంతో ఆందోళన చెందిన తండ్రి మహదేవ్ ప్రసాద్ పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఇద్దరు బాలికల అదృశ్యం వైరల్ కావడంతో పోలీసులు బాలికల కోసం గాలింపు చేపట్టారు. దాదాపు రాత్రి 11 గంటల సమయంలో ఇద్దరు బాలికలు వారి వారి ఇళ్ళకు వచ్చారని సమాచారం అందడంతో పోలీస్‌స్టేషన్‌లో ఉన్న బాలికల కుటుంబ సభ్యులు, బంధువులు ఊపిరి పీల్చుకున్నారు. స్టేషన్‌కు సోదరునితో వచ్చిన బాలిక లక్ష్మీ ప్రణతిని పోలీసులు విచారించారు. అయితే మార్కులు తక్కువ రావడంతో భయపడి ఇంటి నుండి వెళ్ళామనీ అయితే తిరిగి ఇంటికి వెళ్ళాలని అనుకొని వచ్చేశామని పోలీసులకు తెలిపింది. దీంతో పోలీసులు బాలికకు కౌని ్సలింగ్ ఇచ్చి తల్లి దండ్రులకు అప్పగించారు.

## ప్రముఖ సినీ నేపథ్య గాయనీ గాయత్రి నారాయణన్‌కు 'సుస్వరమంజరి' బిరుదు ప్రధానం

**చిక్కడపల్లి డిసెంబరు 23 ప్రభాతవార్త:**

ప్రముఖ సినీనేపథ్య గాయనీ, పద్మశ్రీ వాణీజయరామ్ జీవిత సాఫల్య పురస్కారగ్రహీత గాయత్రి నారాయణన్‌కు 'సుస్వరమంజరి' బిరుదును అందించే కార్యక్రమం శనివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభలో శ్యామాగాయత్రి మ్యూజిక్ అకాడమి అధినేత్రి, ప్రముఖ గాయనీ చిల్లా శివపార్వతతి, కార్యదర్శి చేపూరిలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. పారిశ్రామికవేత్త చిల్లా రాజశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సాహితీవేత్త ఓలేటి పార్వతీశం హాజరై ఈ అవార్డును గాయత్రి నారాయణన్‌కు అందించి గౌరవించారు. సభను జీవిఆర్ కల్చరల్ ఫౌండేషన్ చైర్మన్ గుదిబండి వెంకటరెడ్డి ప్రారంభించగా విశిష్ట అతిథులుగా సినీనేపథ్యగాయనీమణులు శశికళాస్వామి, దివాకర్ల సురేఖామూర్తి, రావూరి మాధవి, చింతలపూడి త్రినాథరావు, నాదయోగ కో-ఫౌండర్ నడిమింటి గణపతి, 'బృందావనం' సుబ్రహ్మణ్యం, ప్రముఖ సినీనేపథ్య గాయకుడు సంతోష్, సుబ్బు మ్యూజిక్ అకాడమి అధినేత శ్రీధరం రామసుబ్రహ్మణ్యం, బ్లడ్‌క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడు డాక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిలా శివపార్వతి శిష్య బృందంచే సంగీత నృత్య ప్రదర్శనలు, సినీగీతాలాపన అద్భుతంగా సాగింది. శేషభట్టార్ ఆరోహి శరణ్యచే కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. కార్యక్రమానికి సమన్వయకర్తలుగా ఎ.శాంతి, డి.మేఘన వ్యవహరించారు.

## జీవో నెంబర్ 46ను తక్షణమే రద్దు చేయాలి

**-డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు**



జీవో నెంబర్ 46ను రద్దు చేయాలంటూ నిరసన చేపట్టిన కానిస్టేబుల్ అభ్యర్థులు

**ముషీరాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:**

జీవో నెంబర్ 46ను తక్షణమే రద్దు చేసి, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో కానిస్టేబుల్ విద్యార్థుల పోరాట సమితి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత కానిస్టేబుల్ ఎంపిక విధానంలో జీఓ నెంబర్ 46 ను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 46 వల్ల గ్రామీణ ప్రాంత కానిస్టేబుల్ అభ్యర్థులు తీవ్రంగా నష్ట పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. జీవోనెంబర్ 46 పై గత ప్రభుత్వంలోని హోం మంత్రికి అవగాహన లేకపోవటం, బోర్డు ఛైర్మన్ శ్రీనివాసరావు చేసిన తప్పిదం వల్ల అనేక మంది అభ్యర్థులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. ఓయూ జేఏసీ ఛైర్మన్ రాజు మాట్లాడుతూ జీవో నెంబర్ 46 వల్ల తెలంగాణ యువకులు స్థానికేతరులుగా సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి అభ్యర్థులకు న్యాయం చేయాలని, లేనిపక్షం ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అభ్యర్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## అత్యాధునిక హంగులతో ప్రభుత్వ పాఠశాలను నిర్మిస్తాం

**- నార్సింగి మున్సిపల్ వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్**



నార్సింగిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నూతన భవన నిర్మాణంకు భూమి పూజ చేస్తున్న వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్.

**నార్సింగి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** నార్సింగిలోని ప్రభుత్వ పాథమిక పాఠశాలను అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్నామని మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం రూ.కోటి 35.లక్షలతో నిర్మిస్తున్న నార్సింగిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నూతన భవనానిక భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను నిర్మించడం జరుగుతుందన్నారు. నూతన పాఠశాలలో అహ్లాదకరమైన వాతావరణం ఉండేలా అన్ని జాగ్రత్తలు పాటిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో నార్సింగి ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని పూర్తి చేశామని తెలిపారు. ముఖ్యంగా పాఠశాల భవనం, కమ్యూనిటీహాళ్లు, స్మశాన వాటిక, తాగునీరు, వీధి దీపాలు, భూగర్భ డ్రైనేజి, సీసీ రోడ్లు వంటి ప్రధాన సమస్యలన్నింటిని పరిష్కరించామన్నారు. గతంలో సంక్రాంతి వచ్చిందంటే చాలు నార్సింగిలో మంచినీటి కటకట ఏర్పడేదని, ఇప్పుడు ఆ సమస్య రాకుండా చేశామన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో గండిపేట మండలంలో పెద్ద ఎత్తున వాటర్ ట్యాంక్‌లను నిర్మించుకున్నామని, వాటి ద్వారానే ఇప్పుడు మంచినీటి సరఫరా చేయడం జరుగుతుందని, ఎక్కడా కూడా నీటి ఇబ్బందులు తలెత్తడం లేదన్నారు. నిత్యం ప్రజల మద్యనే ఉంటూ ప్రజల ఇబ్బందులను దూరం చేస్తున్నామని వెంకటేష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు మహ్మద్, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా క్రీడాకారులకు జరుగుతున్న అన్యాయాలపై ప్రధాని చర్యలు చేపట్టాలి

**సైఫాబాద్, డిసెంబరు 22 ప్రభాతవార్త:** మహిళా క్రీడాకారులు, రెజ్లర్లకు జరుగుతున్న అన్యాయాలపై చర్యలు తీసుకోవాలని ప్రధాని నరేంద్రమోదీని ఎఐసిసి కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ప్రధానికి ఒక లేఖ రాశారు. శనివారం ఫతేమైదాన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హనుమంతరావు మాట్లాడుతూ మహిళా మల్లయోధులపై లైంగిక వేధింపులకు పాల్పడిన డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు, ఎంపి బ్రిజ్‌భూషణ్‌పై తగు చర్యలు తీసుకోవాలని స్టార్ రెజ్లర్లు ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినా ఎన్ని ఆందోళనలు నిర్వహించినా పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. సాక్షి మాలిక్ ఇతర మల్లయోధులతో కలిసి ఢిల్లీ వీధుల్లో అందోళనలు పెద్ద ఎత్తున చేపట్టారని, ఆనేక మంది క్రీడాకారులు, రాజకీయ పార్టీలు మద్దతుగా నిలిచారని ఆయన గుర్తు చేశారు. మహిళ క్రీడాకారులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

## వైభవంగా నేను నా ఆకాశదర్శన్ పుస్తకావిష్కరణ



నేను నా ఆకాశదర్శన్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎల్.వి.సుబ్రహ్మణ్యం, శివారెడ్డి, పార్వతీశం, మధుసూదనరావు తదితర అతిథులు

**రవీంద్రభారతి, డిసెంబరు 23 ప్రభాతవార్త :**

డా, పాలకుర్తి మధుసూదనరావు మృధు, మిత, స్థిత భాషి, సహృదయ స్వభావం, నిర్దిష్ట ప్రణాళిక ఆయన నైజమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ముఖ్యకార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం అన్నారు. దూరదర్శన్ డైరెక్టర్‌గా, ఎస్వీబిసి సీఈఓగా, సాహిత్యమూర్తిగా చేసిన సేవలను ఎనలేనివని, ఆయన ఆకాశవాణి, దూరదర్శన సంస్థలలో తన అనుభవాలను అక్షరరూపంలో నేను నా ఆకాశ దర్శన్ పేరిట అందించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలె తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన పూర్వ దూరదర్శన డైరెక్టర్, ఎస్వీబిసి సీఈఓ డా. పాలకుర్తి మధుసూదనరావు రచించిన నేను నా ఆకాశ దర్శన్ పుస్తకావిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపి పూర్వ ముఖ్య కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం విశిష్ట అతిథులు డా. ఓలేటి పార్వతీశం, జి.వల్లీశ్వర్, రెంటాల జయదేవ, సంస్థ కార్యదర్శి మద్దాళి రఘురామ్ తదితరులతో కలిసి డా. పాలకుర్తి మధుసూదనరావు ఆకాశవాణి, దూరదర్శన్ సంస్థల్లో నా అనుభవాల అక్షరమాలిక శీర్షికన రచించిన నేను నా ఆకాశ దర్శన్ పుస్తకాన్ని ఆవిష్కరించి, అనంతరం మధుసూదనరావు దంపతులను ముందుగా కిన్నెర రఘురామ్‌తోపాటు పలు సాంస్కృతిక సంస్థల అధ్యక్ష కార్యదర్శులు ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

## డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు ఆక్రమణల తొలగింపు..

**మూసాపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

కూకట్‌పల్లి సర్కిల్ 24 డిప్యూటీ కమీషనర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు శనివారం ఎల్లమ్మబండ, షంషీగూడ వద్ద హెచ్‌టి లైన్ కింద ఆక్రమణలను తొలిగించారు. ఏసీపీ సుస్మిత, టీపీఎస్ సోమేశ్వర్ ఆధ్వర్యంలో ఈ కూల్చివేతలు జరిగాయి. అక్రమ కట్టడాలను సహించేదిలేదని, వారు ఎంతటివారైనా సరే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు..

**నిజాంపేట్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ వివిధ పార్టీల నుండి వాసు మిత్ర బృందం సుమారుగా 500 మందితో శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ కోలన్ హనుమంతరెడ్డి, సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాజశే ఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో సెలవుపై వెళ్ళిన మల్కాజిగిరి తహసీల్దార్ వెంకటేశ్వర్లు

## ఇంఛార్జిని నియమించకపోవడంతో కుప్పలుగా పేరుకుపోయిన ఫైళ్లు



సెలవుపై వెళ్లిన తహసీల్దార్ వెంకటేశ్వర్లు, చిత్రంలో కుప్పలుగా పేరుకుపోయిన ఫైళ్లు, మరో చిత్రంలో తహసీల్దార్ కార్యాలయం

**నేరేడ్‌మెట్, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాల కోసం విద్యార్థులు మహిళలు గత రెండు నెలలుగా తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఫలితం లేకుండా పోయింది. అధికారులు అందుబాటులో ఉన్నప్పటికీ ఆదాయ, కుల వివిధ దృవీకరణ పత్రాలు కుప్పలుగా పేరుకుపోయాయి. నిత్యం తహసిల్దార్ కార్యాలయంచుట్టు వందల మంది విద్యార్థులు ఆయా పథకాలకోసం దరఖాస్తు చేసుకున్న ధ్రువీకరణ పత్రాలు అందకపోవడంతో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు అస్వస్థతకు గురికావడంతో నెల రోజులు సెలవుపై వెళ్లారు. గత వారంనుంచి ఇంచార్జి తహసిల్దార్‌ను నియమించకుండా ఉండడంతో మరిన్ని దరఖాస్తులు పెండింగ్‌లో పడ్డాయి. నిత్యం బాధితులు తహసిల్దార్ గురించి అడగడం వెనుతిరగడం పరిపాటిగా మారింది. జిల్లా కలెక్టర్ మండల రెవెన్యూ కార్యాలయంలో పనుల జాప్యాన్ని గుర్తించి దరఖాస్తుదారులు ఇబ్బందులుపడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు బాధితులు కోరుతున్నారు. రోజుకు వందల సంఖ్యలో వివిధ ధ్రువీకరణ దరఖాస్తులు మీసేవ ద్వారా రావడంతో తహసిల్దార్ కార్యాలయంలో కుప్పలుగా మారాయి. ఓవైపు అరకొర సిబ్బంది మరోవైపు ఎన్నికల నిర్వహణ, ఆపై ఉన్నతాధికారులు సెలవు పెట్టడంతో తహసిల్దార్ కార్యాలయం సమస్యలకు నిలయంగా మారింది. గత రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు త్వరితగతిన పూర్తి చేస్తే విద్యార్థులకు, మహిళలకు ఎంతో మేలు జరుగుతుందని కోరుతున్నారు. ఇప్పటికైనా మేడ్చల్ జిల్లా కలెక్టర్ తహసిల్దార్ మల్కాజిగిరి కార్యాలయంపై నిఘా పెట్టి ఇన్చార్జిని నియమించి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## శ్రీమన్నారాయణుడి ఉత్తర ద్వార దర్శనం



స్వామివారి పూజలో పాల్గొన్న దేవాలయం కమిటీ సభ్యులు

**ఎల్‌బినగర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** అంత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీమన్నారాయణని దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా తరలించారు. ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని శ్రీఅష్టలక్ష్మి దేవాలయంలో ధనుర్మాస శుద్ధ ఏకాదశి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనం కోసం వేలాదిమంది భక్తులు బారులు తీరారు. ఆదిలక్ష్మి సమేత శ్రీ మన్నారాయణని ఉత్తరద్వారా దర్శనం చేసుకునేందుకు వచ్చిన భక్తుల సౌకర్యార్థం దేవాలయం కమిటీ విస్తృత ఏర్పాటు చేసింది. అష్టలక్ష్మి దేవాలయం పూర్తిగా పువ్వులతో అలంకరణ చేశారు. బంగారు ధోవతి, వజ్రాల కిరీటం, బంగారు చీరలో ఆదిలక్ష్మి సమేత శ్రీమన్నారాయణ భక్తులకు దర్శనమిచ్చారు. **ఉత్తర ద్వారా దర్శనం వచ్చిన శ్రీసీతారామచంద్రస్వామి...** కొత్తపేట మారుతినగర్‌లోని ప్రసన్నాంజనేయస్వామి వారి దేవాలయంలో సీతారామ చంద్రస్వామి ఉత్తరద్వార దర్శనం ఇచ్చారు. మహావిష్ణువు గరుడ వాహనంపై అధిష్టించి మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి దర్శనమిచ్చారని భక్తుల విశ్వాసంమేరకు ముక్కోటిఏకాదశిగా ప్రాచుర్యం లభించింది. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వారా దర్శనంతో భక్తులు పరవశించిపోయారు. **స్నేహపురిలో...** స్నేహపురి కాలనీలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకునేందుకు భక్తులు బారులు తీరారు. ఉప్పల ఫౌండేషన్ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా స్వప్న దంపతులు, ఎల్బీనగర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అనంతుల రాజారెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## బధిర విద్యార్థులమధ్య మినీ క్రిస్మస్ వేడుకలు

**నేరేడ్‌మెట్, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** రామకృష్ణాపురంలోని హెలెన్ కెల్లర్స్ స్కూల్‌లో మినీ క్రిస్మస్ వేడుకలను బధిర విద్యార్థులు చక్కగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాఠశాల స్థాపక అధ్యక్షులు లైన్ పటాన్ ఉమర్ఖాన్, ప్రత్యేక అతిథిగా పాస్టర్ విజయరాజు వారి బృందంతో విచ్చేసి విద్యార్థులకు సువార్తను ప్రకటించారు. జీసస్ పుట్టుక, జీసస్ సందేశాన్ని ఆట పాటలతో సైగలతో విద్యార్థులు ఎంతో ఉత్సాహాన్ని వ్యక్తపరుస్తూ పండుగ వాతావరణం కలిగించారు. ఈ కార్యక్రమంలో ఏ సెల్ఫీ స్టూడెంట్స్ ఉత్సాహంతో పాల్గొని బధిర విద్యార్థులతో కలిసి క్రిస్మస్ పండుగ ను చేసుకోవడం హెలెన్ కెల్లర్స్ మేనేజ్మెంట్‌కు, ఉపాధ్యాయ బృందానికి సంతోషంగా ఉందని, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ముగం తెలిపారు. అదే విధంగా కార్యక్రమాన్ని ఇంత చక్కగా నిర్వహించిన శైలజ, విమల ఉపాధ్యాయులను అభినందించారు.


## కురుమ కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలి : ప్రభుత్వ విప్ ఐలయ్య



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను సత్కరిస్తున్న ఉప్పల్ కురుమ సంఘం నేతలు

**ఉప్పల్, డిసెంబరు 23 ప్రభాతవార్త :** రాజకీయంగా, ఆర్థికంగా కురుమ కులస్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఐలయ్యను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కురుమ కులస్థులకు తగు ప్రాధాన్యత కల్పిస్తుందని, కురుమలకు ఏ ఆపద వచ్చినా తన వంతు చేయూత అందిస్తామన్నారు. పేద విద్యార్థులకు ఉంటే తన వంతు సహకారం అందిస్తానన్నారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, నర్రి యాదయ్య, ఎంసెట్ కన్వీనర్, ఒయు ప్రొ రాములు, ఎసిపి రమేష్, యాదగిరిగుట్ట ఎంపిపి శీరా శ్రీశైలం, తదితరులను ఘనంగా సత్కరించారు. అనంతరం కురుమ డాక్టర్లను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు గొరిగె రమేష్, గొరిగె మల్లేష్, రేవు కృష్ణయ్య, చౌదరిపల్లి పర్వతాలు, గొరిగె పెద్ద మల్లేష్, బెల్లం గట్టయ్య, హమాలి శ్రీనివాస్, చిందం వెంకటేష్, గొరిగె కృష్ణ, కొల్లు బాలరాజు, గొరిగె ఐల్య, మోటె నరసింహ, జన్ని రఘు, కొండ్రు హనుమంతు, కల్యాణం గీతారాణి, బండారి మంజుల, బట్కిరి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## పివి చేసిన సేవలు ఎనలేనివి : కొమిరెల్లి



పివి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న రాజశేఖర్‌రెడ్డి, రవికుమార్

**మలక్‌పేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** దివంగత మాజీ ప్రధాని పివి నరసింహారావు 19వ వర్ధంతిని పురస్కరించుకుని ఓల్డ్ మలక్‌పేట డివిజన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పివి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ మాజీ ప్రధాని పివి నరసింహారావు దేశానికి చేసిన సేవలు ఎనలేనివన్నారు. నేటి యువత పివిని ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ ఓబిసి వైస్ చైర్మన్ చౌకి రవికుమార్, నాయకులు రాజేందర్‌యాదవ్, నర్సింగ్‌రావు, ప్రకాష్ పండిత్ తదితరులు పాల్గొన్నారు.


## మల్కాజిగిరి పార్లమెంట్ బరిలో రంగారెడ్డి అధిష్టానం ఆదేశం కోసం వేచి ఉన్న సామ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సామ రంగారెడ్డి తదితరులు

**మన్సూరాబాద్, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్‌బినగర్‌లోని జిల్లా కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు 16 సంవత్సరాలనుండి రాజకీయ క్షేత్రంలో ప్రజల తరుపున పోరాడుతున్నానని పేర్కొన్నారు. తాను 2019లో బీజేపీలో చేరడం జరిగిందని నేను అధిష్టానం ఇచ్చిన కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని విజయవంతం చేయడంతో అధిష్టానం జిల్లా అధ్యక్షుడి పదవి ఇచ్చిందన్నారు. 2020లో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఎల్.బి.నగర్ 11కు 11 సీట్లు కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికలలో ఇతర పార్టీ వాళ్ళ మద్యం, డబ్బుల ప్రలోబాలవలన ఓటమిపాలైనప్పటికీ.. నైతికంగా గెలిచామన్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఢిల్లీ వెళ్లి రాష్ట్ర పార్టీ, జాతీయ పార్టీ అధిష్టానాలను విజ్ఞప్తి చేసామని అవకాశమిస్తే మల్కాజిగిరి పార్లమెంట్ బరిలో దిగుతానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, అంజన్ కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దంపతులు

**ఎల్‌బినగర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తన సతీమణి కమలసుధీర్‌రెడ్డితో కలసి గడ్డిఅన్నారం డివిజన్‌లోని గడ్డిఅన్నావర క్షేత్ర శ్రీవీరవెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం, కోదండరాంనగర్‌లోని శ్రీఅలర్‌మేల్‌మంగ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం డివిజన్ మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్, బిచేనేపల్లి వెంకటేశ్వరరావు, దేవాలయం ప్రతినిధులు ఊర నర్సింహగుప్తా, మార్గం రమేష్, వక్కాలంక శ్రీనివాసరావు, బిచేనేపల్లి లక్ష్మీ నరసింహారావు, వెంకటేశ్వర్లు, రామేశ్వర్, సూర్యనారాయణరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, వరదచార్యులు, రమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతే దేశానికి వెన్నుముక : శ్రీనివాసరావు



రైతు వేషధారణలో విద్యార్థులతో శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు

**సరూర్‌నగర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** దేశానికి రైతే వెన్నుముక అనీ అన్నదాతలను అందరూ గౌరవించాలని జెకెఆర్ఎస్ ఎస్టేట్స్ ఆర్గానిక్ ఫార్మ్ అధినేత, సిల్వర్‌డ్రాప్స్ గ్రూప్స్ ఛైర్మన్ జె.శ్రీనివాసరావు అన్నారు. జిల్లెగూడలోని సిల్వర్ డ్రాప్స్ హై స్కూల్‌లో శనివారం జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ రైతు విలువను తెలుసుకోవాలనీ వారి కష్టాన్ని గుర్తించాలని తెలిపారు. ఒక రైతుగా తనకు వ్యవసాయంలో సాధక బాధలు తెలుసనీ రైతులను ప్రోత్సహిస్తేనే దేశం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. కాగా రైతు దినోత్సవం సందర్భంగా విద్యార్థులు రైతుల వేషధారణలో వ్యవసాయం, రైతుల పరిస్థితిని నాటిక రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు డి.శ్రీనివాసరావు, కో-ఆర్డినేటర్ ప్రశాంత్, ప్రిన్సిపాల్ మాధవి, ధనలక్ష్మి, సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల కోసం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలి: తీగల కృష్ణారెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** వైద్యం చాలా ఖర్చుతో కూడుకున్న నేపథ్యంలో భరించలేని పేదలకోసం విరివిగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే, టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ తీగల కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మీర్‌పేట్ 45వ డివిజన్‌లోని పాత గ్రామం పోస్టాఫీస్ వద్ద కార్పొరేటర్ అక్కి మాధవి ఈశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి సాధారణ వైద్య పరీక్షలు నిర వ్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు నివసించే ప్రాంతంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ ఆసుపత్రులు తరచుగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు సేవలందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, సామిడి గోపాల్‌రెడ్డి, నక్షత్ర ఆసుపత్రికి చెందిన డాక్టర్ త్రిష, తులసి, శ్రీవల్లి, సిఇఒ చంద్రప్రకాశ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


## మంత్రి తుమ్మలతో కాంగ్రెస్ నేతల బేటి



మంత్రి తుమ్మలను సత్కరిస్తున్న మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ నేతలు

**ఉప్పల్, డిసెంబరు 23 ప్రభాతవార్త :** రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు బేటి అయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ నేతలు మధుయాష్కీ, ఎం.పరమేశ్వర్ రెడ్డి, ఎం.సుధీర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి తదితరులు మంత్రిని కలిసి పలు సమస్యలను విన్నవించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్, ఎల్‌బినగర్, మేడ్చల్ ఇంచార్జీలు మధుయాష్కీ, పరమేశ్వర్‌రెడ్డి, ఎం.సుధీర్‌రెడ్డి నిధులు కేటాయించాలని విన్నవించారు. నియోజకవర్గాల వారీగా ఉన్న సమస్యను అభివృద్ధి పనులు గురించి చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## జిల్లెలగూడలో ఘనంగా ముక్కోటి ఏకాదశి



శ్రీవారి ఆలయంలో ఉత్తర ద్వారంలో కొలువుదీరిన శ్రీమన్నారాయణుడు

**సరూర్‌నగర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ గ్రామంలోని అతి పురాతనమైన ఉత్తర సింహద్వారంగల శ్రీదేవి భూదేవి సమేత మత్స్యావతార శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ఇఓ వై.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ మాజీధర్మకర్తలు బొమ్మరబోయిన యాదగిరి ముదిరాజ్, పోరెడ్డి జంగారెడ్డి, చింతపట్ల జ్ఞానేశ్వరచారి, మాదరి రమేష్ తదితరుల పర్యవేక్షణలో సర్వాంగ సుందరంగా తీరి చ్చదిద్దిన ఆలయంలో భక్తుల కోసం ఉత్తరద్వారంలో ఏర్పాటు చేసిన మండపంలో కొలువు దీరిన శ్రీమన్నారయణుడిదర్శనంకోసం ఉదయం 5గంటలనుండే ఆలయానికి భక్తులు పోటెత్తారు. సుమారు 50వేలకుపైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. బాలాపూర్ తహసీల్దార్ మాధవీరెడ్డి, మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్, మేయర్ ముడావత్ దుర్గదీప్‌లాల్‌చౌహాన్, రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, సామ నర్సింహాగౌడ్, కెఎంఆర్ ట్రస్ట్ ఛైర్మన్ కొత్త మనోహర్‌రెడ్డి, కార్పొరేటర్ బొక్క రాజేందర్‌రెడ్డి, కార్పొరేషన్ బిఆర్ఎస్, బిజెపి ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్‌రెడ్డి, కీసర గోవర్ధన్‌రెడ్డిలతో పాటు పలువురు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు డింగరి రామాచారి, రాఘవాచార్యులు, గురురాజారావు, శివాలయం అర్చకుడు రాకేష్‌లు పూజలు నిర్వహించగా వాలంటీర్లుగా మాజీ ధర్మకర్తలతో పాటు కొత్త జనార్ధన్‌రెడ్డి, మేకల కృష్ణ, బలరాం, వెంకటాచారి తదితరులు అదే విధంగా ఆలయ సిబ్బంది అశోక్, మహేందర్, పలువురు మహిళలు భక్తులకు సేవలు అందించారు.

## ఉప్పల్ సర్కిల్‌లో వైకుంఠ ఏకాదశి వేడుకలు




పద్మావతి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 23 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లోని ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉప్పల్ స్వరూప్‌నగర్‌లోని శ్రీ కరిగిరి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ ధర్మకర్తలు శ్రీమాన్ కందాడై శ్రీనివాసాచార్యులు, ప్రధానాచార్యులు శ్రీమాన్ వెంకటేశ్వరాచార్యులు, శ్రీమాన్ శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ఆలయంలో ఉత్సవాలు నిర్వహించారు. ఉదయం 2 గంటల నుంచే స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి, లేతాకుల మాధవి రఘుపతిరెడ్డి పలువురు పార్టీ నేతలు స్వామి వారిని దర్శించుకున్నారు. **ఉప్పల్‌లో..** ఉప్పల్ బీరప్పగడ్డలోని శ్రీ తెనే లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటి నేతలు చెన్‌రెడ్డి రఘుపతిరెడ్డి, గోపు ఆనంద్, శ్రీనివాస్, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. **రామంతాపూర్‌లో...** రామంతాపూర్‌లోని పలు ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ఇందిరానగర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి ఆలయంతో పాటు గోఖలేనగర్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్, కక్కిరేణి చేతన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## లార్డ్స్ పాఠశాలల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సరూర్‌నగర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** జిల్లెలగూడ, బడంగ్‌పేట్‌లలోని లార్డ్స్ పాఠశాలల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ ఏసు బోధనలు అందరికీ ఆచరణీయమన్నారు. తమ విద్యా సంస్థల్లో అన్ని మతాల పండుగలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా క్రీస్తు జననం, ఆట పాటలతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమాల్లో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, పాఠశాలల డీన్‌లు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విష్ణు సహస్రనామ పారాయణం



సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం చేస్తున్న వేద పండితులు

**మల్కాజిగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** బృందావన్ గార్డెన్స్‌లో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మల్కాజిగిరి ధార్మిక సమితి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర వైభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా భక్తులు సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. స్వామివారికి సుప్రభాత సేవ, తోమాల సేవ, ఊంజల్ సేవ, పవళింపు సేవ, శ్రీవారి కల్యాణోత్సవం జరిగాయి. కంచి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతిస్వామి అనుగ్రహ అనుభాషణాన్ని వినిపించారు. సామూహిక కార్యక్రమాలు సమాజానికి ఉపయోగపడతాయని, హిందూ ధర్మమంటే విశ్వాసం, వినయమే కానీ విచ్ఛిన్నం కాదన్నారు. హిందూ ధర్మాన్ని అవహేళన చేస్తూ మాట్లాడకూడదని, సినిమాలు కూడా తీయవద్దన్నారు. విష్ణు సహస్రనామం లోక కళ్యాణం కోసం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు:ఎమ్మెల్యే మల్‌రెడ్డి



సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రంగారెడ్డి తదితరులు

**హయత్‌నగర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హెచ్చరించారు. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ కౌన్సిల్ అత్యవసర సమావేశం శనివారం ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని తారా కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన కౌన్సిల్ సభ్యులతో ఏక్ వార్డుల సమస్యలపై చర్చించారు. ఇప్పటివరకు ప్రారంభించిన పనులను త్వరగా పూర్తిచేయాలని, కొత్తగా చేపట్ట బోయే అత్యవసర పనులపై డిపిఆర్ సిద్ధం చేయాలన్నారు. కౌన్సిలర్లు రాజకీయాలను పక్కన పెట్టి మున్సిపాలిటీ అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. అధికారులు కౌన్సిలర్ల తో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ స్వప్న, వైస్ చైర్ పర్సన్ సంపూర్ణ రెడ్డి, కమిషనర్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలిసారిగా కౌన్సిల్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే ను కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు ఘనంగా సన్మానించారు

## లోటస్ ల్యాప్ విద్యా సంస్థల రజతోత్సవ సందర్భంగా రాష్ట్రపతిని కలిసిన విద్యార్థులు



రాష్ట్రపతి ముర్మును మెమెంటోతో సన్మానిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థులు

**వనస్థలిపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** శీతాకాల పర్యటనలో భాగంగా హైదరాబాద్ రాష్ట్రపతి నిలయంలో బస చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును లోటస్ ల్యాప్ విద్యా సంస్థల చైర్మన్ ఏ.శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థిని విద్యార్థులతో రాష్ట్రపతి భవనంలో కలిసారు. లోటస్ ల్యాప్ విద్యాసంస్థలు రజతోత్సవం జరుపుకుంటున్న శుభసందర్భంలో రాష్టపిని కలవడం చాలా గర్వకారణమని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రజతోత్సవం పురస్కరించుకుని మెమెంటో, పుష్ప గుచ్ఛాలతో విద్యార్థులతో కలిసి ఆయన రాష్ట్రపతిని సన్మానించారు. విద్యార్థులు తమ జీవితంలో రాష్ట్రపతిని కలవగం ఒక మధురమైన అనుభూతిగా ఉందని, మరచిపోలేని రోజని తమ అనుభవాలను వర్ణించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం, తుర్కయాంజాల్, కమలానగర్, హయత్‌నగర్ బ్రాంచీల ఉపాధ్యాయులు శివరామకృష్ణ, విహారిక, ఆరాధ్య, సహస్ర, మేఘసంజన, మణికంఠ, లాహిత్య, కార్తీకవర్ధిని, లావణ్య, కార్తీకరెడ్డి, అక్షర, హర్ష, వీరేంద్ర జోషి, అతిథి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



జనప్రియలో శ్రీవారిని దర్శించుకుంటున్న భక్తులు

**వనస్థలిపురం, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** వనస్థలిపురంలోని పలు దేవాలయాల్లో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని భక్తులు తెల్లవారుఝామునుండి ఉత్తర ద్వార దర్శనంద్వారా పద్మావతి, సమేత శ్రీ వేంక టేశ్వర స్వామి ఆలయం, చింతలకుంట, జనప్రియహోమ్స్ కాలనీలోగల శ్రీ గోదా పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయల్లో భక్తులు అధిక సంఖ్యలో బారులు తీరి స్వామివారిని ఉత్తరద్వారం గుండా దర్శించుకుని పులకితులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల చైర్మన్లు కె.లక్ష్మయ్య, పి.వి. నర్సింహారావు, మహేష్‌బాబు,నాగేశ్వరరావు, సాంబశివరావు, మాచేశ్వరరావు, దుర్గా ప్రసాద్ రావు, శాంతశ్రీ, విజయలక్ష్మి, స్వరూప, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హరిహర క్షేత్రంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

**మలక్‌పేట,డిసెంబర్ 23 ప్రభాతవార్త :** మలకేపేట పల్టాన్‌లోని హరిహర క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవాలయానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజలునిర్వహించారు. అర్చకులు మంగళగిరి శ్రీనివాసాచార్యులు, కాసుల చంద్రశేఖరశర్మల పర్యవేక్షనలో స్వామివారికి అభిషేకం, తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ చైర్మన్ సుగురు రమేష్ ఆధ్వరంలో దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు ఉత్తర ద్వార దర్శనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఇఓ జోషి మార్తండరావు, సభ్యులు శెట్టి విజయకుమార్, సరావు శ్రీహరి, సత్యందర్, రొడ్డ రమేష్, రేణు ఆగర్వాల్, పారిజాతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మినీ శిల్పారామంలో నాట్య ప్రదర్శనలు



మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

**ఉప్పల్, డిసెంబరు 23 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం మంజుల పోచంపల్లి శిష్య బృందం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఆది గణపతి, అభినుతి, మధురాష్టకం, దశావతారాలు, సంధ్య తాండవం, అమ్మ నీరాజనం, నటరాజ దశకం, నవ రామాయణం, అయిగిరి నందిని తదితర అంశాలను శ్రీలేఖ, ఐశ్వర్య, పూజ, శ్రీరమ్య, మీనా, లావణ్య, ప్రణతి, గీతిక, సహస్ర, శ్రావ్య, వైష్టవి, శృతిక తదితరుల ప్రదర్శించి మెప్పించారు. నాట్య గురువు వోలేటి శ్రీరేఖ ముఖ్య అతిధిగా విచ్చేసి కళాకారులను సత్కరించారు. శనివారం సందర్శకుల నుంచి మంచి స్పందన ఉందని నిర్వహకులు తెలిపారు.